క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీకే తమ మద్దతు

● శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ అనూషా పట్నాయక్



కృష్ణదాస్‌ను సత్కరిస్తున్న అనూషా పట్నాయక్ తదితరులు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని శిష్టకరణ కార్పొరేషన్ చైర్ పర్సన్ అనూషా పట్నాయక్ స్పష్టం చేశారు. పార్టీ అభ్యర్థుల తరఫున తమ కుల కుటుంబాల్లో ప్రచారం చేస్తున్న ఆమె గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణదాస్‌ను కలసి తమ మద్దతును ప్రకటించారు. కార్పొరేషన్ డైరెక్టర్లు సదాశివుని కృష్ణ, వాండ్రంగి అరుణ కుమారి, సంఘ నాయకులు ఎస్ఎంకే మహంతి, కె.బెనర్జీలు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక



పార్టీలో చేరినవారికి కండువాలు వేస్తున్న రామలింగం నాయుడు

సారవకోట: మండలంలోని వాండ్రాయి, బెజ్జి గ్రామాలకు చెందిన పలువురు బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీలో ఆ పార్టీ నాయకుడు ధర్మాన రామలింగంనాయుడు సమక్షంలో చేరారు. తామంతా గతంలో పార్టీలో ఉన్నప్పటికీ మండలంలోని పలు రాజకీయ కారణాలు కారణంగా స్తబ్దతగా ఉన్నామన్నారు. ఇప్పుడు పార్టీలో చేరి ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేరాడ తిలక్ విజయానికి కృషి చేస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో గోక చంద్రరావు, గొంటి జగ్గారావు, పాగోటి గున్నయ్య, దేవాది చలపతి రావు, చంచల కృష్ణారావు, చిట్టిబారికి లచ్చయ్య, కురమాన గడ్డెను, గొంటి ఇంద్రసేనారావు తదితరులున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, నాయకులు వరుదు దేవీ ప్రసాద్, సర్పంచ్ బాడాన కృష్ణారావు, మాజీ సర్పంచ్ పల్లి కృష్ణారావు ఉన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

నరసన్నపేట: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. శనివారం నుంచి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించారు. నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధుల్లో ఉన్న 2,974 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

టెక్కలిలో 3040 మంది..

టెక్కలి: టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల నాలుగో తేదీ నుంచి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో 3040 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. చివరి రోజైన గురువారం 105 మంది ఓట వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ పర్యవేక్షణలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

సాగునీటి రంగానికి ప్రాధాన్యం

● 59 నెలల్లో ప్రతిపేదవాడికీ మేలు జరిగింది
● ఉప ముఖ్యమంత్రి పదవి సంతృప్తి నిచ్చింది
● నరసన్నపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్



ఎమ్మెల్యేగా నాలుగుసార్లు గెలుపొంది ప్రజలకు అందుబాటులో ఉన్నాను. గడిచిన 59 నెలల్లో నా పనితీరు ఎంతో సంతృప్తినిచ్చింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేబినెట్‌లో ఆర్అండ్‌బీ, రెవెన్యూశాఖల మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం వచ్చింది. నా రాజకీయ జీవితంలో ఈ కాలం మరుపురానిది. భూముల రీ సర్వే ప్రక్రియకు రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టాం. నియోజకవర్గంలో అనేక దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారంచేందుకు కృషి చేశా. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పారు నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి..సిట్టింగ్ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్. ప్రధానంగా సాగు, తాగునీటికి రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

–నరసన్నపేట



సాక్షి: సుదీర్ఘ కాలం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2019–24 మధ్య పనితీరుపై ఎలా ఫీలవుతున్నారు?

జ: 2004లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. అప్పుడు ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఉండేవారు. అదో ఎత్తు. 2019–24 మధ్య పనితీరు ఒక ఎత్తు. ఈ మధ్య కాలంలో ఎంతో సంతృప్తి నిచ్చింది. వైఎస్ జగన్ కేబినేట్‌లో మంత్రిగా పని చేయడం అదృష్టం.

● ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని భావిస్తున్నారు?

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం పనితీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. దేశం యావత్తూ ఏపీ వైపు ఇప్పుడు చూస్తుంది. ఈ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి ఈ ఎన్నికల్లో మూడు పార్టీలు కలవాల్సి వచ్చింది. ఇదే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం.

● ప్రజల ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయని అనుకుంటున్నారు?

నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2019 నాటి ప్రజల ఆర్థిక స్థితిగతులకు.. ఇప్పుడు వారి ఆర్థికాభివృద్ధి ఎలా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతీ కుటుంబంలో కొనుగోలు శక్తి పెరిగింది. పేదలు ధైర్యంగా జీవించగలుగుతున్నారు. జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. దీనికి కారణం ప్రతికుటుంబానికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందడమే.

● ఎన్నికల ప్రచారం ఎలా జరిగింది. ప్రజల నుంచి స్పందన ఎలా ఉంది?

ఈ ఏడాది మార్చి 27న ప్రచారాన్ని ప్రారంభించాను. అన్ని గ్రామాలను సందర్శించాను. మూడు విడతల్లో ప్రచారం నిర్వహించా. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది.

● విజయ అవకాశాలు ఎలా ఉంటాయి?

కచ్చితంగా విజయం సాధిస్తాను. దీనికి కారణం సీఎం జగన్ ప్రభుత్వంలో ప్రతిపేదవాడికీ మేలు జరగడమే. ఇదంతా ఆయన గొప్పే అని భావిస్తున్నా. 2019 ఎన్నికలకంటే అధిక మెజార్టీ వస్తుంది. సందేహం లేదు.

● ఈసారి గెలిస్తే నియోజకవర్గానికి ఏం చేస్తారు?

ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. నియోజవర్గంలో ఎక్కువమంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. ఈ రంగాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తా. రెండు పంటలకూ సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకుంటా. సాగునీటి కాలువలను ఆధునీకరించేందుకు ప్రయత్నిస్తా. మడపాం, రావిపాడు, తలతరియాల్లో ఎత్తిపోతల పథకాల నిర్మాణం చేపట్టి ఆయా ప్రాంత రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చేస్తా.

● పోలాకి మండలం సుసరాంలోని తంపర ముంపు సమస్య గురించి ఏం ఆలోచించారు?

ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా. సారవకోట మండలంలోని రంగసాగరాన్ని ఆధునీకరించాలి. దీనికోసం పూర్తి నివేదిక తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ ప్రాంత రైతులకు సంపూర్ణంగా సాగునీటిని అందిస్తా.

● నియోజకవర్గ కేంద్రం నరసన్నపేట అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు?

రాజుల చెరువును అభివృద్ధి చేయాలనుకుంటున్నా. కూరగాయల మార్కెట్ ఆధునీకరణపై ప్రత్యేక దృష్టిసారిస్తా. మెయిన్ రోడ్డు విస్తరణ పనుల పూర్తికి చర్యలు తీసుకుంటా. ప్రతిఇంటికీ మంచినీటిని అందిస్తా. స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి నిచ్చింది. దీనిని పూర్తి చేసి నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రయత్నిస్తా.

● మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అవుతారని భావిస్తున్నారా?

కచ్చితంగా జగనే మరోసారి ముఖ్యమంత్రి అవుతారు. గడిచిన ఐదేళ్లలో అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలు అమలు చేశారు. ప్రధానంగా నవరత్నాలు అర్హులందరికీ అందాయి. పాఠశాలలు అభివృద్ధి చెందాయి. రైతులకు గ్రామాల్లోనే సేవలు అందుతున్నాయి. వైద్యం పేదలకు అందుబాటులోకి వచ్చింది. వీటిని అమలు చేసిన ముఖ్యమంత్రి ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం పొందారు. మరో 15 ఏళ్లు ఆయనే సీఎంగా ఉంటారు.

● కొన్ని మారుమూల గ్రామాలకు రోడ్లు లేవు. ఏం చేస్తారు?

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చాలావరకు రోడ్లు అభివృద్ధి చేశాం. నరసన్నపేట మండలంలో రెల్లివలస, ఉప్పిరిపేట రోడ్లతో పాటు పోలాకి, సారవకోట మండలా ల్లో కొన్ని చేయాల్సి ఉంది. ప్రధాన్యతా క్రమంలో వీటికి నిధు లు మంజూరు చేసి రోడ్లు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటా. మినీ స్టేడియాన్ని ఏడాదిలో పూ ర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోనికి తీసుకువస్తా.

> **59 నెలల్లో నియోజకవర్గానికి ఏమి చేశారు?**
>
> జ: నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశా. ప్రధానంగా రోడ్లు, మంచినీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకున్నా. నియోజకవర్గంలో 80 శాతం రోడ్లు అభివృద్ధి చేశా. నరసన్నపేట టౌన్‌లో రూ. 4.5 కోట్లతో రోడ్డును విస్తరించి ప్రజల ఛిరకాల కోరిక తీర్చా. ఆస్పత్రిని వంద పడకలుగా మార్చాం. వైద్యులు, మందులను, వైద్య పరీక్షలను ప్రజలకు అందుబాటులోనికి తీసుకువచ్చాం.

> **ఐదోసారి ఎన్నికల బరిలోనికి దిగుతున్నారు..ఎలా ఉంది?**
>
> జ: ఐదోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు ఇదే చివరి ఎన్నిక కావచ్చు. 2004లో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేశాను. 2009లో గెలిచాను. 2013లో జరిగిన ఉప ఎన్నికలో విజయం గొప్ప సంతోషాన్నిచ్చింది. 2019లో ఏకంగా 19,555 ఓట్ల మెజార్టీతో గెలిచాను.

‘అసత్య ప్రచారం తగదు’

సంతబొమ్మాళి: రాజకీయ ఎదుగుదల చూడలేకే జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి, అతని అన్న హనుమంతునాయుడుపేట సర్పంచ్ మహాలక్ష్మి భర్త మహేష్‌రెడ్డిపై టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు అన్నారు. గురువారం కేశనాయుడుపేటలో విలేకరులతో మాట్లాడారు. రెడ్డిక ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం కావడంతో టీడీపీ నాయకుల్లో గుబులు మొదలైందన్నారు. దీంతో పథకం ప్రకారం వాళ్లే ఇంట్లో ఉన్న వస్తువులను తగలబెట్టి వైఎస్సార్‌సీపీ వారిపై నిందలు వేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప నీతిమాలిన పనులు చేయకూడదని టీడీపీ నాయకులకు హితవు పలికారు. మాట్లాడిన వారిలో పాల మహేష్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, కోట శంకర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ విధులపై అవగాహన

టెక్కలి: ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ విధులను చేపట్టే అధికారులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్, సహాయ రిటర్నింగ్ అధికారి బాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు.

50 మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు

కోటబొమ్మాళి: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని సెబ్ సిబ్బంది అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జలుమూరు మండలం కామినాయుడుపేట గ్రామానికి చెందిన లొట్టి శ్రీనివాసరావు గురువారం మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసినట్టు కోటబొమ్మాళి ఎస్ఈబీ సీఐ గాయత్రి తెలిపారు.

CHANGE OF NAME AND DATE OF BIRTH

I ELAPANDI SHESHAMMA Son Army No. 14838819Y Rank: Nk/MT Late PURNA RAO ILAPANDI Unit ASC Bn 5033 (MT) C/o 99 Apo do hereby declare that i have changed my name and date of birth from SHESHAMMA DOB 01/07/1963 to ELAPANDI SHESHAMMA DOB 01/01/1950 is same and one identical person i.e my self. Elapandi Sheshamma W/o Ramanna, Akkivalasa (V), Bhadri (P), Saravakota (M), Srikakulam Dist. AP-532427.




ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

● ఏఎస్పీ డాక్టర్ ప్రేమ్ కాజల్

సారవకోట: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంతం నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా ఎడిషనల్ ఎస్పీ డాక్టర్ ప్రేమ్ కాజల్ కోరారు. అలుదు గ్రామంలో ఎన్నికలపై ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రజలు ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో నిబంధనలు కఠినంగా ఉంటాయని కనుక గ్రామాలలో ఎటువంటి ఘర్షణలు, తగదాలకు తావు లేకుండా ప్రతీ ఒక్కరూ పోలింగ్ ప్రశాంత జరిగేటట్లు చూడాలన్నారు. అలాగే బుడితి గ్రామంలో నరసన్నపేట సీఐ ప్రసాదరావు ఎన్నికల నిర్వాహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారితో పాటు ఎస్ఐ అప్పారావు ఉన్నారు.



అలుదులో ఎన్నికల నిర్వాహణపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ ప్రేమ్ కాజల్



అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

● ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్



సంతబొమ్మాళి: నర్సాపురంలో ప్రచారం చేస్తున్న పేరాడ తిలక్

సంతబొమ్మాళి: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తమను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. నర్సాపురం, పాలతలగాం, మలగాం, ఆర్‌హెచ్‌పురం, జగన్నాథపురం, ఎస్.బి.కొత్తూరు, ఉమ్మిలాడ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, ఏఎంసీ చైర్మన్ సగ్గు పుణ్యవతి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ నక్క చింతామణి, సర్పంచ్‌లు డి.భూషణ్‌రెడ్డి ఉన్నారు.

ప్రచార పర్వం



పోలాకి: పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న కృష్ణచైతన్య



కోటబొమ్మాళి: ఊడికిలపాడులో ఈవీఎంను చూపిస్తూ ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

కృష్ణచైతన్య ప్రచారం

పోలాకి: అభివృద్ధిని చూసి ఓటేయాలని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య కోరారు. సుసరాంలో ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. వైద్యుడు దుంపల హరిప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక..

సుసరాంలో టీడీపీలో క్రియాశీలంగా పనిచేసిన 50 మంది కార్యకర్తలు కృష్ణచైతన్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు కణితి క్రిష్ణారావు ఉన్నారు.

చంద్రబాబును నమ్మవద్దు: దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. చీపుర్లపాడు, ఊడికిలపాడు, గంగుపేట, కస్తూరపాడు, కొబ్బరిచెట్లపేట, జర్జంగి, అక్కయ్యవలస, కొత్తపేట, పాకివలస, కన్నేవలస, తర్లిపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజు తదితరులున్నారు.



నందిగాం: భోరుభద్రలో ప్రచారం చేస్తున్న పేరాడ భార్గవి తదితరులు



సారవకోట: బురుజువాడలో ప్రచారం చేస్తున్న ధర్మాన పద్మప్రియ, శ్రావణి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

నందిగాం: వైఎస్సార్‌సీపీ తరఫున శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నందిగాం జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి కోరారు. భోరుభద్ర, వెంకన్నపేట, కామధేనువు, కంచివూరు, క్రిష్ణరాయపురంలో మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తితో కలిసి ప్రచారం చేపట్టారు.

గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

సారవకోట: నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ తరఫున గ్రామస్థాయి నాయకులు, కుటుంబ సభ్యులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గొౖరిబంద పంచాయతీ జగన్నాథపురం, బురుజువాడ, రైవాడ, గొౖరిబంద, జగ్గయ్యపేట గ్రామాల్లో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, పార్టీ నాయకులు ధర్మాన శ్రావణి ప్రచారం చేశారు.

సీఎం జగన్‌కు మద్దతివ్వండి

నందిగాం: ము ఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరో సారి మద్దతు పలకాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. దేవాడ, భరిణిగాం, డొల్లరామచంద్రాపురం, కోమటూరులో పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం ఉన్నారు.

క్లుప్తంగా

ఈదుపురంలో పల్లెనిద్ర



పల్లె నిద్ర చేస్తున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఈదుపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ గురువారం రాత్రి పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక రచ్చబండ వద్ద గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలను తీసుకువచ్చారన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్ నర్తు వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానిత ప్రదేశాల్లో ఆకస్మిక దాడులు

వజ్రపుకొత్తూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ డి.గంగాధరం ఆదేశాల మేరకు మద్యం నిల్వల అనుమానిత ప్రదేశాల్లో ఎస్‌ఈబీ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ మేరకు పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని జీడి పరిశ్రమలు, పార్సిల్ సర్వీస్ కేంద్రాలు, గోడౌన్లలో తనిఖీలు చేపట్టారు. అలాగే వెంకటపురం -లక్ష్మీపురం వద్ద పలు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సీఐ ఎంఆర్‌పీ అప్పారావు అధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడులలో ఎస్‌ఈబీ సూపరింటెండెంట్ ఐఏ బేగమ్, ఎస్ఐ పీవీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఉద్యోగులు



ఎమ్మెల్యే అశోక్‌తో ఆశావర్కర్, వంట నిర్వాహకురాలు

సోంపేట: మండలంలోని సిరిమామిడి పంచాయతీలో గురువారం టీడీపీ ఎమ్మెల్యే బి.అశోక్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉద్యోగులు పాల్గొన్నట్లు స్థానిక సర్పంచ్ బి.ఈశ్వరి తెలియజేశారు. గ్రామానికి చెందిన ఆశ వర్కర్ పి.గంగాదేవి, ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు ఎస్‌పీ శాంత ప్రచారంలో పాల్గొన్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వీరిని విధుల నుంచి తొలగించాలని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు.

'ఎన్నికల నిర్వహణపై అవగాహన అవసరం'

కాశీబుగ్గ: ఎన్నికల నిర్వహణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని కాశీబుగ్గ పోలీసు డివిజన్ అధికారి నాగేశ్వరరెడ్డి అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 7వ వార్డు చినబాడం గ్రామ శివాలయం వద్ద గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారి నియమ నిబంధనలు తెలుసుకొని మెలగాలన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గ సీఐ విజయనంద, ఎస్ఐ పారినాయడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్దానం.. ఉద్యానవనం చేస్తా ..



- సాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయం
- ఉద్దానం ఉత్పత్తుల రవాణాకు 'కిసాన్ రైలు'
- జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా రెండేళ్లలో అభివృద్ధి చూపించాను
- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ



ఒడిశా నుంచి వస్తే రాష్ట్రానికి ముఖద్వారంగా ఉన్నటువంటి నియోజకవర్గం ఇచ్ఛాపురం. ఇక్కడి ప్రజలు గత రెండు పర్యాయాలు టీడీపీకి అవకాశం ఇస్తే వారు నియోజకవర్గం అభివృద్ధిని గాలికొదిలేశారు. అయినప్పటికీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలోని అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి అగ్రపథాన నడిపించి.. ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ. నిత్యం ప్రజలతో మమేకమవుతూ.. వారి సాధక బాధకాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు ఆమె. ప్రస్తుతం ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదిస్తే ఉద్దానాన్ని.. ఉద్యానవనంగా మారుస్తానని చెబుతున్న ఆమెతో 'సాక్షి' ముఖాముఖి...

- కంచిలి

సాక్షి: మీ రాజకీయ ప్రస్థానం ఏవిధంగా ప్రారంభమైంది..?

పిరియా విజయ: నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాలకు అతీతంగా ఇక్కడ ఉద్దానం ఫౌండేషన్ ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు సేవ చేశాను. నా భర్త పిరియా సాయిరాజ్ 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత, నా భర్తతో పాటు సోంపేటలో జరిగిన థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసనగా ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించాను. అనంతరం వైఎస్సార్‌సీపీ మహిళా కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించాను. ఇప్పుడు జగనన్న ఆలోచనలతో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం దక్కింది. ప్రజలు ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేస్తాను.

సాక్షి: మీరు గెలిస్తే ఎలా ముందుకు వెళ్తారు..?

పిరియా విజయ: ఉద్దాన ప్రాంతంగా పిలువబడుతున్న ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తాను. ఇప్పటికే రెండున్నరేళ్లుగా జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా కొన్ని శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపించడం జరిగింది. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు చేపడతాను. రాష్ట్రానికి ముఖద్వారంగా ఉన్నటువంటి నియోజకవర్గాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఒక మోడల్ నియోజకవర్గంగా రూపుదిద్దుతాను. దీని కోసం ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, ఆ దిశగా పనిచేస్తాను.

సాక్షి: కిడ్నీ సమస్యలపై ఏం చేయనున్నారు..?

పిరియా విజయ: ఇప్పటికే ఉద్దానం ప్రజలను పట్టి పీడిస్తున్న కిడ్నీ వ్యాధి సమస్యపై జగనన్న పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం జరిగింది. హిరమండలం నుంచి ఇచ్ఛాపురం వరకు వంశధార నది ఉపరితల జలాలను 'వైఎస్సార్ సుజలధార' ప్రాజెక్టు ద్వారా ఇంటింటికీ సరఫరా చేయడం ప్రారంభమైంది. మరోవైపు కిడ్నీవ్యాధి మూలాలను తెలుసుకోవడం కోసం పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను, వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన చికిత్స అందించడానికి సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిని నెలకొల్పడం జరిగింది.

సాక్షి: ప్రకృతి వైపరీత్యాలపై ప్రణాళిక ఏంటి..?

పిరియా విజయ: ఈ నియోజకవర్గం తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతం. ఇక్కడ విద్యుత్ సమస్యలు చాలా ఎక్కువగా ఉండడంతో నిత్యం కరెంటు సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. గాలులకు పాతకాలం నాటి వైర్లు, సరైన వ్యవస్థ లేకపోవడంతో సరఫరా నిలిచిపోయి ఇక్కడి ప్రజలు నరకయాతన పడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక కవిటి మండల కేంద్రంలో 11 కేవీ సబ్‌స్టేషన్‌ను నెలకొల్పాం. అంతేకాకుండా కొర్లాంలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశాం. తుఫాను తీవ్రత ఉన్న ప్రాంతంలో పటిష్టమైన వైరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించాం. ఆ ప్రక్రియ పట్టాలెక్కింది. మరికొద్దిరోజుల్లో ఆ పనులు ప్రారంభించడం జరుగుతుంది.

సాక్షి: జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా మీరు సాధించిన విజయాలు ఏంటి..?

పిరియా విజయ: స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ రెండుసార్లు ఎమ్మెల్యేగా చేయలేని అభివృద్ధి పనులను జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా రెండున్నరేళ్లలో చేసి చూపించాను. పలు సమస్యలకు శాశ్వతమైన పరిష్కారం అందించాను. అదేవిధంగా 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రతీ సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున నిధులు కేటాయించగా, వాటిని ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పూర్తిగా సద్వినియోగం చేసుకొని, అన్ని మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది.

సాక్షి: రెండున్నరేళ్లలో కారుణ్య నియామకాలు ఏవిధంగా చేపట్టారు?

పిరియా విజయ: ఎటువంటి అవినీతికి తావివ్వకుండా జెడ్పీ ఛైర్‌పర్సన్ పదవిలో కారుణ్య నియామకాలను చేపట్టడం జరిగింది. అవినీతిరహితమైన పాలనను జగనన్న అందిస్తున్న నేపథ్యంలో అందుకు స్ఫూర్తిగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా కారుణ్య నియామకాలను చేపట్టడం సంతృప్తికరంగా ఉంది.

సాక్షి: జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా సేవలపై సంతృప్తిగా ఉన్నారా..?

పిరియా విజయ: జెడ్పీ ఛైర్‌పర్సన్‌గా రెండున్నరేళ్లపాటు సంతృప్తికరంగా జిల్లావ్యాప్తంగా అభివృద్ధి పనులకు నిధుల కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని గ్రామాల్లో శాశ్వత రోడ్లు, సిమెంటు డ్రైన్‌లు, సామాజిక భవనాలు, మండపాలు, తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాల్లో మినీ రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా చాలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే అశోక్ శిలాఫలాకాలు వేసి నిర్మించకుండా విడిచిపెట్టిన రోడ్లను చాలా వరకు పూర్తిచేయించాము. అదేవిధంగా టీడీపీ హయాంలో నిర్లక్ష్యంగా సోంపేట మండలం ఉప్పలాం గ్రామానికి సుమారు రూ.3.80 కోట్ల నాబార్డు నిధులతో మంజూరైన రోడ్డును అప్పట్లో నిర్మించకుండా విడిచిపెట్టేయడంతో, ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. దీని కోసం రాష్ట్ర ఉన్నతాధికారులతో సంప్రదించి, ఎట్టకేలకు ఆ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి ఆ ప్రాంతానికి చక్కని రహదారి సౌకర్యాన్ని కల్పించాము.

సాక్షి: ఇంకా ఏవిధమైన ప్రణాళికతో ముందుకు వెళ్తారు..?

పిరియా విజయ: ఇప్పటికే చాలా సమస్యలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిష్కారాలు చూపింది. అయితే భవిష్యత్తులో కొర్లాంలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు, ఉద్దానంలో తుఫాన్ తాకిడి నుంచి తట్టుకొనే విధంగా విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించాం. ఆ దిశగా పనులు చేయడం వలన ఇక్కడ విద్యుత్ సమస్యలు పూర్తిగా తగ్గుతాయి. వరికి మద్దతు ధర ఇస్తున్నట్లే, కొబ్బరికి కూడా మద్దతు ధర వచ్చేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరి ఆ దిశగా కృషి చేస్తాను. ఇక్కడ ఉద్దానం ఉత్పత్తులు ఇతర రాష్ట్రాలకు రవాణా చేసేందుకు వీలుగా సోంపేట రైల్వేస్టేషన్ యార్డు ద్వారా 'కిసాన్ రైలు' సేవలందించాలని రైల్వేశాఖను ఇప్పటికే కోరడం జరిగింది. ఆ రైలు వస్తే ఇక్కడ ఉత్పత్తులకు బయట ప్రాంతాలకు రవాణా చేయడం ద్వారా మంచి ధరలు వస్తాయి. కోకోనట్ పార్కు ఏర్పాటుతో కొబ్బరి సాగును మరింత వృద్ధి చేయడానికి కృషి చేస్తాను. నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యల పరిష్కారానికి వంశధార్ ఫేజ్-2 ప్రాజెక్టు ద్వారా ఇచ్ఛాపురం వరకు వంశధార జలాలు తీసుకురావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరడం జరిగింది. ఆ ప్రాజెక్టు ద్వారా ఇక్కడి రైతులకు సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్ర భవిష్యత్

- ఎమ్మెల్సీ నర్తు రామారావు



బలియాపుట్టుగ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



మెయిన్‌రోడ్డులో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తదితరులు

కంచిలి: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మండల కేంద్రం కంచిలి పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం గురువారం చేపట్టారు. పంచాయతీ పరిధిలో కంచిలి, మఠం కంచిలి, బలియాపుట్టుగ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, నియోజకవర్గ ఆ పార్టీ ఎన్నికల పరిశీలకుడు చింతాడ రవికుమార్‌లు కూడా కంచిలిలో చేపట్టిన ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, మాజీ ఏఎంసీ అధ్యక్షుడు కొల్లి ఈశ్వరరావు, కొత్తకోట శేఖర్, సాహుకారి చిరంజీవు తదితరులు పాల్గొన్నారు.

108 సేవలు వినియోగించుకోవాలి

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను వినియోగించుకోవాలని పలాస డివిజనల్ అధికారి జి.జగన్ అన్నారు. ఈ మేరకు మండలానికి కేటాయించిన 108 వాహనాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. వాహనంలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, మందులు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు 108 సిబ్బంది శంకర్‌రావు, అప్పారావు, ఢిల్లేశ్వరరావు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు సంక్షేమం

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆ పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండలంలోని ఈదుపురంలో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ముందుగా దివంగత నర్తు శ్రీరాములునాయుడు యాదవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత ఐదేళ్లలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, సీడాప్ ఛైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సర్పంచ్‌లు నర్తు వరప్రసాద్‌యాదవ్, నీలాపు సారధిరెడ్డి, గుజ్జు ఢిల్లీరావు, నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, రామచంద్ర బెహరా, బిమ్మో బెహరా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

కవిటి: ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. మండలంలోని శిలగాం, ఆర్.బెలగాం, సహలాలపుట్టుగ సచివాలయాల పరిధిలో పిరియా విజయతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ, కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, ఏఎంసీ ఛైర్మన్ బాబూరావు, వైస్ ఛైర్మన్ నీలయ్య తదితరులు పాల్గొన్నారు.



కవిటి: శిలగాంలో ప్రచారం నిర్వహిస్తున్న పిరియా విజయ, నర్తు రామారావు తదితరులు

అభివృద్ధికి పట్టం కట్టండి



శాసనాంలో పూలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



సున్నాడలో మంత్రి అప్పలరాజు ప్రచారం

పలాస: రాష్ట్రంలో గత ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టం గట్టాలని వైఎస్సార్‌సీపీ పలాస నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో చేసిన మేలును ప్రజలకు తెలియజేశారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో జరిగిందన్నారు. అనునిత్యం మేలు చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, ఉంగ సాయికృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు, ఎంఎస్ మూర్తి, చింతాడ మాధవరావు, రాకేష్‌రెడ్డి, గొర్లె వేణు, దువ్వాడ రవి, మచ్చ ధనరాజు, బత్తిన హేమేశ్వరరావు, బమ్మిడి దుర్యోధనరావు, మామిడి వీర్రాజు, శాసనపురి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మందస పట్టణాన్ని సుందరీకరించింది తామేనని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పట్టణంలో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. పట్టణ ప్రధాన రహదారి, వ్యాపార కూడలిని 60 సంవత్సరాలు పరిపాలించిన గౌతు కుటుంబానికి చేతకాక విడిచిపెట్టేయడంతో, ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి చేసి చూపించామన్నారు. సాధారణంగా రోడ్డు వేయడం కాకుండా డబుల్ రోడ్‌గా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మందస మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

CHANGE OF NAME AND DATE OF BIRTH

I **ELAPANDI SHESHAMMA** Son Army No. 14838819Y Rank: Nk/MT Late **PURNA RAO ILAPANDI** Unit ASC Bn 5033 (MT) C/o 99 Apo do hereby declare that i have changed my name and date of birth from **SHESHAMMA** DOB **01/07/1963** to **ELAPANDI SHESHAMMA** DOB **01/01/1950** is same and one identical person i.e my self. Elapandi Sheshamma W/o Ramanna, Akkivalasa (V), Bhadri (P), Saravakota (M), Srikakulam Dist. AP-532427.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

శ్రీకాకుళం

9912220343

Office mail : sklmadvt@gmail.com

తు'ఫ్యాన్' వేగంతో..!



ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: జగన్నాథపురంలో ఎన్నికల ప్రచారం



ఇచ్ఛాపురం: కొమ్మన వీధిలో ఎన్నికల ప్రచారం



సోంపేట: బెంకిలి, జింకిభద్ర పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ తదితరులు



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పురుషోత్తపురంలో...



కాశీబుగ్గ: మందస మండలం మూలిపాడులో...



కాశీబుగ్గ: మున్సిపాలిటీ 24వ వార్డులో...



కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని 15వ వార్డులో...

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో విజయమే ధ్యేయంగా తుఫాన్ వేగంతో ఎన్నికల ప్రచారాలు సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ప్రతి ఇంటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మేలును తెలియజేస్తున్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ, మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్